కథానిక :

కరటకమూర్తి

శ్రీ డి. యస్. పరమేశ్వరరావు

అతడు మాస్తే పెద్దమనిషి.

ఆ పెద్దమనిషి, షైక్‌ఫిలింకంపెనీతో చేసిన రెండురోజుల పరిచయంతో.

'ఏమండీ! ఆర్డర్లు, బుక్ చేయిస్తూంటాను. కాన్వాస్ చేస్తాను. అయినా ముందు దీనికి ప్రాపగాండా వాల్యూ '

'సరే, ఆర్డర్లు బుక్ చేయించి, అడ్వాన్సులు పట్టుకురండి. కొంత అలవెన్సు యిస్తాము. అయినా యింకో పదిహేనురోజులు...'

'కాని ప్రస్తుతం.. '

'అదే నే ననేది. ప్రస్తుతం . ఉద్యోగం ఉండదు. సత్యనారాయణపురంలో, యిదిగో యీఅడ్రసుఆయనకు, ఓ మనిషి కావాలట వెళ్లి, కనుక్కోండి.'

'నిజంగా మీ పరిచయభాగ్యం కలగటం నాకు చాలా సంతోషంగా వుంది ; వెళ్లొస్తా.'

– జేబూ నిండుకున్నా, ఉద్యోగం వస్తే, బతిమాలి యజమానిని ప్రార్థించి పైకం తీసుకుని, రిక్షాకు యివ్వొచ్చనే ఊహాసౌధం నిర్మించి, ఆ పెద్దమనిషి కంపెనీమెట్లు దిగుతూంటే, గుటకలు మింగుతూ, ఆశాహృదయంతో యీయన్ని చూస్తూ, ఆహ్వానించాడా రిక్షావాడు.

'ఎక్కడికి బా...?'

'సత్యనారాయణ పురం, గుడివద్దకు పోనియ్యి!'

గుడిపక్కన కనుక్కుంటే, అక్కడ వున్న వాళ్లు ఈఅడ్రసుఆయన కొత్తగుళ్లవద్ద వున్నాడని చెప్పారు.

'ఒరేయి! రిక్షా త్రిప్పు!' అనే ఆజ్ఞ విని రిక్షావాడు 'బాబూ' ఎక్కండి' అన్నాడు.

కొత్తగుళ్లవద్ద కనుక్కుంటే, యజమాని గారు, మైలుమారంలో వున్న తోటలో వున్నారని ఆపెద్దమనిషికి తెలిసింది.

అక్కణ్నుంచి ఆ రిక్షా, రయ్‌మని తోటవద్దకు పరుగెత్తింది. ఆ యజమాని అడిగారు.

'అదివరకు ఏం చేశారు?'

'రన్నర్, సర్వర్, టీచర్!'

యజమాని తెల్లపోయాడు.

'రేపు రండి...మాట్లాడదాం.'

ఇంట్లోకి వెళ్లి, గంటన్నరకు ఆ యజమాని బయటకు వచ్చాడు.

'ఇంకా ఇక్కడే వున్నారేం?'

'ప్రస్తుతం...'

'ప్రస్తుతం వీల్లేదు. రేపు రమ్మన్నా.'

'చిత్తం. కాని ప్రస్తుతం ఒక్కకానీ లేదండి. ఒక్క రూపాయి యిస్తే, రేపు వచ్చేటప్పుడు తిరిగి తెస్తాను. దయయుంచి...'

'...ఊహుఁ, పొండి, వెళ్లండి, వెళ్లిపొండి!'

మధ్యాహ్నం ఒంటిగంటవరకు ఆ పెద్దమనిషి, రిక్షావాడు అన్నం లేక మాడుతున్నారు. అక్కడే వున్నది షైక్‌ఫిలింకంపెనీ ప్రొప్రయిటరుగారిల్లు. ఈపాటికి యింటికి వచ్చివుంటారు

'ఒరేయి రిక్షా! అటు పద.'

'బాబూ పొద్దెక్కింది.'

'..............'

'..............'

'ఆఁ ఇదే మేడ...ఆపు. ఇక్కడుండు. ఇప్పుడే వస్తా.'

ఆ పెద్దమనిషి సరాసరి ఇంట్లోకి వెళ్లాడు. అక్కడ తద్దినంబ్రాహ్మలు లేచారు. వడ్డన జరుగుతోం దని తెలిసింది. ఇంట్లోకి వెళ్లి, నూతివద్ద స్నానం మొదలుపెట్టాడు. ఈ వింత చనువూ, చొరవా, చూస్తే ఆ ప్రొప్రయిటరు గారికి ఆశ్చర్యం వేసింది.

'ఏమండోయి!'

'మీ పరిచయభాగ్యం నన్నిక్కడకు...'

'ఇంతకూ మీరు భోంచెయ్యలేదా?'

'లేదండి'

'సరే భోంచేద్దురుగాని రండి.'

తాంబూలం నములుతూ వచ్చి, తిరిగి రిక్షా ఎక్కాడు. ఈ మేడా, గాంధీనగరంలో వున్న కంపెనీ వీరిదే గా వుంది, బహు గొప్పోరు' అనుకున్నాడు రిక్షావాడు. అతడికీ ఆకలిగా వుంది.

'బాబూ' పొద్దెక్కింది డబ్బిప్పించండి పోతా!'

'ఎక్కడికి?'

'గాంధీనగరం...ఇంటి కెళ్లి బువ్వ తింటా బాబు.' 'పద; నేనూ అక్కడికే మళ్లీ వెళ్లాలి. మరి ఊళ్లోకి పోవాలే'

'ఊళ్లోకి రానండి. పన్నెం డణాలు అయిందండి యిప్పటికి'

'............'

గాంధీనగరంలో ఒక ఖాళీరిక్షా పోతూంటే, దాన్ని పిలిచాడు ఆ పెద్దమనిషి.

'ఒరేయి! వీడికి తొందరగా వుందిట. పోతాడట. నాదగ్గర చిల్లర లేదు. వందరూపాయిలనోటుంది. వీడికి ఒక ముప్పావులా యిస్తే, యిదీ, నీకు యిహ అయ్యే బాడుగా, పూర్తి మార్చి యిస్తా.

బాబుగారి పాపులైనుషర్టు, గ్లాస్గో పంచె, చూసి ఈ రిక్షావాడు ఆయనో గొప్ప వాడని నమ్మి, మొదటివాడికి ఆ ముప్పావులా యిచ్చి పంపి, 'ఎక్కండి బాబూ!' అన్నాడు.

'ఎక్కడికి సామీ?'

'సామారంగంచౌకు.'

సామారంగంచౌకులో సైకిల్‌షాపులో ఒక గంటసేపు మాట్లాడి 'పోరా ఫూల్' అని ఘాటుగా అనిపించుకున్న మాట, ఆ రిక్షా వాడికి ఎక్కడ వినపడుతుందో అని భయపడి, ఏం తోచక మళ్లీ రిక్షా ఎక్కాడు.

'గవర్నరుపేటమార్కెట్టుకు పోనియ్యి.'

అక్కడ పొగాకుకొట్టుమనిషి 'ఏం బాబు! క్షేమయిన పుగాకు, నాణ్యమైనరకం మొన్న నే వచ్చింది' అన్నాడు, ఆహ్వానిస్తూ.

'అది కాదుగాని, యీ కలం నీదగ్గరుంచుకుని ఒక్క రెండురూపాయిలు యియ్యి. ఇప్పుడు ప్రస్తుతం...'

కొట్టుమనిషి తెల్లపోయి, 'నాదగ్గర వద్దు బాబు; కొట్టేలవద్దకు పొండి.' అన్నాడు.

ఆ పెద్దమనిషికి కడుపులో దిగులు పుట్టింది. మళ్లీ రిక్షా ఎక్కాడు.

'ఏం బాబు చాలాసేపు అయింది. పొద్దు కుంకుతోంది. నేను పోతాను డబ్బు యిప్పించండి.'

'పద. ఇక్కడికేగదరా! గాంధీనగరం షైక్‌ఫిలింకంపెనీలో యీనోటు మార్చి నీ కిచ్చేస్తా. ఆ విషయం మరిచిపోయాను.'

షైక్ ఫిలింకంపెనీలో మారాడు.

'ఒక్క రెండురూపాయిలు బదులు ఇవ్వండి. రేపు తిరిగి ఇచ్చేస్తాను. ఈ రిక్షావాడి కివ్వాలి.'

'డబ్బులు లేకుండా రిక్షా ఎందుకు ఎక్కారు?'

'ఉద్యోగం వస్తే, అడ్వాన్సు బతిమాలి తీసుకుందా మని..'

'ఎక్కడకు వెళ్లారు, రెండురూపాయిల బాడుగకు?'

'....... ......'

ప్రొప్రయిటరుగారు లోపలకు వెళ్లి, గోపాలరావుగారితో సంప్రతించారు.

'రెండురోజుల్లో, యి దేం పరిచయమండీ, యీ చొరవ ఎక్కడా చూడలేదు! ముందు దొరుకుతుం దని డబ్బు లేకుండా రిక్షా ఎక్కటమేమిటి! పిలవని పేరటం అన్నట్లు, మీ యింటికి భోజనానికి రావడం ఏమిటి? రెండు రూపాయిల బాడుగ ఏమిటి.. సరె కానివ్వండి...'

—ఎవరో పిలుస్తున్నారు.

గోపాలరావుగారు ఆ పిలుపు విని, మేడ మీదనుంచి క్రిందకు చూశారు.

'ఎవరు?'

'బాబూ, చాలా ఆలస్యమైంది. వందరూపాయిలచిల్లరనీ రిస్తారట.వార్ని రమ్మనండి.'

'ఎవర్ని?'

'ఇప్పుడొచ్చినవారే......పొద్దు కుంకుతోంది! నేను పోతాను రమ్మనండి.'

'ఈ పెద్దమనిషి, చూడగా అందర్నీ ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నాడల్లే వుంది. పొమ్మనండి. మనం యివ్వవద్దు.'

ఆ పెద్దమనిషితో ప్రొప్రయిటరుగారు లేదన్న వెంటనే, ఆయన కుర్చీలో కూలబడ్డారు. పావుగంటవరకు లేవలేదు. చిల్లరిస్తానన్నాయన జారిపోయాడు. రిక్షావాడు రెండుమెట్లెక్కి, మళ్లీ దిగి, రిక్షాను గడప కడ్డంగా లాగి, చిరిగిన చొక్కా చేతులు పైకి మడుస్తూ, దానిమీద బైఠాయించాడు.

చివరకా పెద్దమనిషి క్రిందకు దిగివచ్చి, వెధవమొహంతో 'రేపు రా యిస్తా న'న్నాడు.

రిక్షావాడికి మండింది. 'వీల్లేదు. యిప్పుడు పదయి రెండున్నర!' అన్నాడు.

'కాదంటే రేపు రా...'

రిక్షావాడు ఆయన్ని తెగతిట్టాడు. అరిచాడు. చివరకు కాలర్ పట్టుకున్నాడు.

మరి కాసేపటిలో, ఆ నగరవీధిలో, దాదాపు ఒక వందమంది ప్రజలమధ్యలో నిలబడి వున్నాడు ఆ పెద్దమనిషి.

'నాలుగు వెయ్యరా చూస్తా వేం?'

'వేస్తే, వాడి రెండున్నర ఎట్లా వస్తుంది?'

'నా సొంతడబ్బు ముప్పావులా కూడా వదిలించాడు సామీ!'

'మధ్యాహ్నం రెండింటినుంచి, యిప్పటి దాకా తిప్పాడుట పాపం వాణ్ణి!'

'కలం లాక్కోరా!'

'నే నేం చేసుగుంటాను బాబూ'

'గుడ్డలు విప్పించండి'

'చొక్కా చాలు'

'ఉహుఁ వాడి బాడుగఖరీదుకు చొక్కా యింకా ఇట్లా ఎప్పుడూ చెయ్యకుండా శిక్షకు పంచె'

ఆ ప్రజాసమూహమంతా నవ్వింది.

'ఇదిగో యీ చిరిగిన తువ్వాలు కట్టుకో మను!'

ఆ ప్రజలు, చొక్కా పంచె విప్పించారు. ఆ తువ్వాలు ఆయనకు చుట్టబెట్టారు.

ఆయనమొహాన నెత్తురుచుక్క లేదు. కాని చివరకు ఆయన వెళ్ళిపోయేపద్ధతి, [అ]నడక, ఆ వాలకం చూస్తే, తన ప్రవర్తనకు ఏమాత్రం పశ్చాత్తాపం పడ్డట్టులేదు.

'యీ వెధవ ఇట్లా సత్రంలో రాళ్లు కొట్టటానికి యిది అయిదవసారి' అనే మాటలు వెళ్లిపోయేగుంపులోనుంచి వినపడ్డతరువాత, షైక్ ఫిలింకంపెనీ ప్రొప్రయిటరుగారు, మరింత ఆశ్చర్యపడ్డారు.

నారసింహలేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము. వి క్కాక. విస్తృతవ శుక్లనష్టమును హరించి బలమును కాంతిని వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 10 అ.

పి. సి. ఏ. & కంపెని. పెరిడేపి-నెల్లూరు జిల్లా

బ్రాంచి : 7 సీనుమొదలివీధి. మద్రాసు.



న్యూయార్కు శిశు చికిత్సాలయంలో తరిఫీదుపొందిన నర్సులు—తమ ఆవాసాలనుంచి, చికిత్సాలయానికి వస్తున్నారు.